# దోస్త్ అభ్యర్థన పత్రాన్ని పూరించడానికి

# తెలంగాణ ఇంటర్మీడియట్ అభ్యర్థులకు సూచనలు

## మొదటి సోపానం   బయోమెట్రిక్ ధృవీకరణ విధానం

క్రింది డాక్యుమెంట్లతో మీ దగ్గరలోని మీ□ సేవాకేంద్రానానికి వెళ్ళండి.

1.BIETS హాల్ టికెట్ నెంబర్ 2. మొబైల్ నెంబర్ 3. మీ పేరున జారీ చేసిన ఆధార్ కార్డ్

మీ□ సేవాకేంద్రం మీరిచ్చిన సమాచారంతో పాటు మీ వేలిముద్రలను ధృవీకరణ కోసం వినియోగించుకుంటుంది. మీ ధృవీకరణ విధానం పూర్తి అయిన తరువాత DATKN అనే పదంతో మొదలయ్యే నెంబరు కలిగిన DOST TOKEN NUMBER ప్రింటవుట్ ను మీకు ఇస్తుంది.

## రెండవ సోపానం  రిజిస్ట్రేషన్ విధానం

dost.cgg.gov.in .  అనే వెబ్ సైటును ఓపెన్ చేయండి.

“Click here to Payment for Registration“ అనే లింక్ పై క్లిక్ చేయండి.

DOST TOKEN NUMBER ఇంటర్ హాల్ టికెట్ నెంబర్ మరియు ఆధార్ నెంబర్లను ఎంటర్ చేయండి.

“proceed for payment” పైన క్లిక్ చేయండి.

తరువాత మీకు కెటాయించబడిన వెబ్ పేజ్ లో 100 రూపాయలను డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఉపయోగించి చెల్లించండి.

రిజిస్ట్రేషన్ పుర్తి అయిన తరువాత మీకు  DOST Application ID మరియు అభ్యర్థన పత్రంలోకి లాగిన్ అవడానికి పాస్ వర్డ్ ఇవ్వబడుతుంది.

ఇతర విశ్వవిద్యాలయాలో అప్లై చేయడానికి విడిగా డబ్బు చెల్లించ నవసరం లేదు. అన్ని యూనివర్సిటిలకు 100 రూపాయల చెల్లింపు సరిపోతుంది.

**మూడవ సోపానం DOST Application లో వివరాలు నమోదు చేయుట ( రిజిస్ట్రేషన్ తరువాత )**

1. మీరు BIETS అభ్యర్థి అయితే మీ వివరాలు మీ అభ్యర్థన పత్రంలో ముందుగానే నమోదు అయి ఉంటాయి.
2. మీరు మీ సీటు కేటాయింపులో కులం రిజర్వేషన్ కావాలనుకుంటే మీ కులం ఆదాయాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయండి.
3. మీ సర్టిఫికేట్లు మీ పేరునే ఉండాలి. అవి ఇతరుల పేరున ఉంటే అనుమతింపబడవు.
4. మీరు అప్లికేషన్ ఫారంలో వివరాల నమోదు పూర్తి చేసిన తరువాత SUBMIT buttonను నొక్కండి.

**నాల్గవ సోపానం వెబ్ ఆప్షన్లు**

1. మీరు మీకు కావలసిన కోర్సు, కాలేజీ మరియు యూనివర్సిటీలను ఎంచుకోవడానికి ఆప్షన్లను ఇవ్వండి.
2. మీరు ఎంచుకున్న యూనివర్సిటిలో మీకు కోరుకున్న కాలేజీలకు ఆప్షన్లను ఇవ్వండి.
3. మీరు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా, మీ కులం రిజర్వేషన్, మార్కులు మరియు వయస్సు ఆధారంగా మీకు సీటు కేటాయింపు జరుగుతుంది.
4. మీకు డిగ్రీకాలేజీలో సీటు కేటాయింపు ప్రాధాన్యత(priority)ఆధారంగా జరుగుతుంది. ఒకసారి సీటు కేటాయింపు పూర్తి అయిన తరువాత మిగిలిన ప్రాధాన్యతలకు విలువ ఉండదు.
5. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన అభ్యర్థి ఇష్టమైతే రెండవ దశలో తన వెబ్ ఆప్షన్లను రెండవసారి ఇవ్వవచ్చు.

6. మీరు కాలేజీని ఎంచుకునే ముందే దాని వివరాలను సరిచూసుకోండి. (ఆయా కాలేజీలు తమ వివరాల సమాచారాన్ని పొందుపరచాయి.)
7. దోస్తు వెబ్ సైటుని క్లోజ్ చేసే ముందు మీరు మీ ఆప్షన్లను ఎన్ని సార్లైనా మార్చుకోవచ్చు.
8. వెబ్ ఆప్షన్ల సర్వర్లు ఆ దశ ఆఖరు తేదీన రాత్రి12.00 లకు క్లోజ్ అవుతాయి.

**ఐదవ సోపానం సీట్ల కేటాయింపు ఇది CGG ద్వారా జరుగుతుంది.**

UGC నిబంధనల మేరకు సీట్ల కేటాయుంపు CGG రూపొందించిన సాఫ్ట్ వేర్ ద్వారా జరుగుతుంది. (అర్హతలకు సబంధించిన షరతుల కోసం దోస్త్ హోం పేజీని చూడండి)

మీ సీటు కేటాయుంపు సమాచారం మీరు రిజిష్టర్ చేసుకున్న మొబైల్ నెంబర్ కు SMS ద్వారా తెలియజేయబడుతుంది. మీరు మీ dost account లోకి లాగిన్ అయి మీ allotment letter ప్రింటవుట్ ని తీసుకోవచ్చు.

**ఆరవ సోపానం మీకు కేటాయించబడిన కాలేజీలో మీరు అడ్మిషన్ ఎలా పొందుతారు?**

మీరు మీకు కేటాయించబడిన కాలేజీకి అడ్మిషన్ కోసం వెళ్ళినప్పుడు కాలేజి యాజమాన్యం మీ సర్టిఫికేట్లను పరిశీలిస్తారు.

తరువాత మీరు ఆ కాలేజి అడ్మిషన్ ఫీజును కట్టవలసి ఉంటుంది. కాలేజి ప్రిన్సిపాల్ మీరు కాలేజీలో అడ్మిట్ అయినట్లు ప్రింటెడ్ రసీదు ఇస్తారు.

కాలేజిలో చేరడానికి మందే మీ ఒరిజినల్ సర్టిఫికేట్లను సిద్ధంగా ఉంచుకోండి.

మీరు ప్రస్తుమున్న దశలోని(ఫేస్) కార్యక్రమసరళిలో(షెడ్యూల్) పేర్కొన్న నిర్ణీత తేదీలలో  మీకు కేటాయించబడిన కాలేజీని అడ్మీషన్ కోసం దర్శించండి.
తప్పుడు సమాచారం ఇస్తే మీ అడ్మీషన్ రద్దయ్యే ప్రమాదం ఉంది.

## Non-BIE TS Candidates ఎవరంటే?

1. ఎవరైతే ఇంటర్మీడియెట్ లేదా 10+2 విద్యార్హతలను CBSE లేదా ICSE వంటి ఇతర బోర్డుల నుండి పొందారో,
2. ఎవరైతే 10+2 విద్యార్హతలను తెలంగాణ రాష్ట్రంలో కాక ఇతర రాష్ట్రాల నుండి పొందారో,
3. 2004 కంటే ముందు ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించారో,

### మొదటి సోపానం రిజిస్ట్రేషన్ విధానం

మీరు రూ/ 100 చెల్లించి రిజిస్టర్ కావచ్చు. మీకు DOST ID మరియు పాస్ వర్డ్ ఇవ్వబడుతుంది.

### రెండవ సోపానం దోస్త్ అభ్యర్థన పత్రాన్ని పూరించుట (రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తరువాత)

మీరు DOST ID మరియు పాస్ వర్డ్ లను ఉపయోగించి మీ వివరాలను అభ్యర్థన పత్రంలో పూరించి సబ్మిట్ చేయండి.

### మూడవ సోపానం ధృవీకరణ విధానం

అభ్యర్థన పత్రం సబ్మిట్ అయిన తరువాత మీరు మీకు దగ్గరలోని దోస్త్ సహాయకేంద్రాన్ని (Helpline Centre HLC) మీ ఒరిజినల్ సర్టిఫికేట్లతో సందర్శించినప్పుడు మీ సర్టిఫికేట్ల పరిశీలన జరుగుతుంది. పరిశీలన పూర్తి అయిన తరువాత మీ మొబైల్ కు SMS ద్వారా DOST ID సమాచారం వస్తుంది.

## నాల్గవ సోపానం. Authentication విధానం

మీరు మీ దగ్గరలోని ME/Eseva Centreని మీ DOST ID, మీ mobile phone number, మరియు Aadhaar Cardలతో దర్శిస్తే మీ బయోమెట్రిక్ ధృవీకరణ జరుగుతుంది. బయోమెట్రిక్ ధృవీకరణ తరువాత మీకు Me/Eseva వారు DOST TOKEN NUMBERతో ఉన్న PRINT OUT జారీచేస్తారు. మీరు ఈ నెంబరును DATKN తో ప్రారంభమైతే సరియైనదిగా గుర్తించవచ్చు.

## ఐదవ సోపానం. వెబ్ ఆప్షన్లు

1. మీరు మీకు కావలసిన కోర్సు, కాలేజీ మరియు యూనివర్సిటీలను ఎంచుకోవడానికి ఆప్షన్లను ఇవ్వండి.
2. మీరు ఎంచుకున్న యూనివర్సిటిలో మీకు కోరుకున్న కాలేజీలకు ఆప్షన్లను ఇవ్వండి.
3. మీరు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా, మీ కులం రిజర్వేషన్, మార్కులు మరియు వయస్సు ఆధారంగా మీకు సీటు కేటాయింపు జరుగుతుంది.
4. మీకు డిగ్రీకాలేజీలో సీటు కేటాయింపు ప్రాధాన్యత(priority)ఆధారంగా జరుగుతుంది. ఒకసారి సీటు కేటాయింపు పూర్తి అయిన తరువాత మిగిలిన ప్రాధాన్యతలకు విలువ ఉండదు.
5. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన అభ్యర్థి ఇష్టమైతే రెండవ దశలో తన వెబ్ ఆప్షన్లను రెండవసారి ఇవ్వవచ్చు.
6. మీరు కాలేజీని ఎంచుకునే ముందే దాని వివరాలను సరిచూసుకోండి. (ఆయా కాలేజీలు తమ వివరాల సమాచారాన్ని పొందుపరచాయి.)

7. దోస్తు వెబ్ సైటుని క్లోజ్ చేసే ముందు మీరు మీ ఆప్షన్లను ఎన్ని సార్లైనా మార్చుకోవచ్చు.
8. వెబ్ ఆప్షన్ల సర్వర్లు ఆ దశ ఆఖరు తేదీన రాత్రి12.00 లకు క్లోజ్ అవుతాయి.

## ఐదవ సోపానం సీట్ల కేటాయింపు

UGC నిబంధనల మేరకు సీట్ల కేటాయుంపు CGG రూపొందించిన సాఫ్ట్ వేర్ ద్వారా జరుగుతుంది. (అర్హతలకు సబంధించిన షరతుల కోసం దోస్త్ హోం పేజీని చూడండి)

మీ సీటు కేటాయుంపు సమాచారం మీరు రిజిష్టర్ చేసుకున్న మొబైల్ నెంబర్ కు SMS ద్వారా తెలియజేయబడుతుంది. మీరు మీ dost account లోకి లాగిన్ అయి మీ allotment letter ప్రింటవుట్ ని తీసుకోవచ్చు.

## ఆరవ సోపానం మీకు కేటాయించబడిన కాలేజీలో మీరు అడ్మీషన్ ఎలా పొందుతారు?

మీరు మీకు కేటాయించబడిన కాలేజీకి అడ్మీషన్ కోసం వెళ్ళినప్పుడు కాలేజి యాజమాన్యం మీ సర్టిఫికేట్లను పరిశీలిస్తారు.

తరువాత మీరు ఆ కాలేజి అడ్మీషన్ ఫీజును కట్టవలసి ఉంటుంది. కాలేజి ప్రిన్సిపాల్ మీరు కాలేజీలో అడ్మిట్ అయినట్లు ప్రింటెడ్ రసీదు ఇస్తారు.

కాలేజిలో చేరడానికి మందే మీ ఒరిజినల్ సర్టిఫికేట్లను సిద్ధంగా ఉంచుకోండి.

మీరు ప్రస్తుమున్న దశలోని(ఫేస్) కార్యక్రమసరళిలో(షెడ్యూల్) పేర్కొన్న నిర్ణీత తేదీలలో మీకు కేటాయించబడిన కాలేజీని అడ్మీషన్ కోసం దర్శించండి.

తప్పడు సమాచారం ఇస్తే మీ అడ్మీషన్ రద్దయ్యే ప్రమాదం ఉంది.

# BIE TS PROCESS:




# NON-BIETS PROCESS:

